కార్లపై పండుగ డిస్కౌంట్

3 లక్షల వరకు రాయితీ ఇస్తున్న సంస్థలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 26: పండుగ సీజన్‌పై గంపెడు ఆశలు పెట్టుకున్న ఆటోమొబైల్ సంస్థలకు నిరాశే ఎదురైంది. దసరా నుంచి దీపావళి పండుగ సీజన్‌లో ఈసారి అమ్మకాలు భారీ స్థాయిలో ఉంటాయని ఆశించిన సంస్థలకు కొనుగోలుదారులు పెద్ద షాకిచ్చారు. దీంతో తమవద్దవున్న స్టాక్స్‌ను వదిలించుకోవడానికి ఆటోమొబైల్ సంస్థలు ఏకంగా భారీ స్థాయిలో రాయితీలు ప్రకటించాయి. ప్రతియేటా పండుగ సీజన్‌లో అమ్మకాలు రెండంకెల వృద్ధిని నమోదు చేసుకున్న సంస్థలు.. ఈసారి మాత్రం సింగిల్ డిజిట్‌కు పరిమితం కావడంతో కస్టమర్లను ఆకట్టుకోవడానికి రూ.3 లక్షల వరకు డిస్కౌంట్‌ను ప్రకటించాయి. వీటిలో దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాలతోపాటు పలు విదేశీ సంస్థలు కూడా ఉన్నాయి. వీటి వివరాలు..

టాటా నెక్సాన్

దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన నెక్సాన్‌పై కూడా టాటా మోటర్స్ లక్ష రూపాయల వరకు రాయితీని ఇస్తున్నది. పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ, ఈవీ రకాల్లో లభించనున్న ఈ మాడల్‌పై రూ.16 వేల నుంచి రూ.లక్ష రూపాయల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. దీంతోపాటు మై23 మాడల్‌పై అదనంగా రూ.15 వేల డిస్కౌంట్ ఇస్తున్నది.

నిస్సాన్ మ్యాగ్నైట్

నిస్సాన్ మ్యాగ్నైట్‌పై రూ.1.25 లక్షల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. అమ్ముడిపోని ఇన్వెంటరీలను క్లీయర్ చేసుకోవడంలో భాగంగా ఈ ఎస్‌యూవీపై భారీగా రాయితీని కల్పిస్తున్నది సంస్థ. ప్రస్తుతం ఈ కారు రూ.6 లక్షల నుంచి రూ.10.66 లక్షల లోపు లభించనున్నది.

మారుతి గ్రాండ్ విటారా

కార్ల తయారీ దిగ్గజం మారుతి సుజుకీ మధ్యస్థాయి ఎస్‌యూవీ హైబ్రిడ్ మాడల్ గ్రాండ్ విటారాను రూ.1.28 లక్షల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది.

కియా సెల్టోస్

కొరియాకు చెందిన ఆటోమొబైల్ సంస్థ కియా..తన ఎస్‌యూవీ మాడల్ సెల్టోస్‌పై రూ.1.3 లక్షల వరకు రాయితీని ఇస్తున్నది. దీంట్లో నగదు రాయితీతోపాటు ఎక్స్ఛేంజ్ బోనస్, విడిభాగాలపై ప్యాకేజీ కల్పిస్తున్నది. ఈ కారు రూ.10.90 –20.34 లక్షల ధరల శ్రేణిలో లభిస్తున్నది.

సిట్రాయిన్ సీ3 ఎయిర్‌క్రాస్

సిట్రాయిన్ సీ3 ఎయిర్‌క్రాస్‌పై రూ.1.5 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది సదరు కంపెనీ. మాన్యువల్, ఆటోమేషన్ ట్రాన్స్‌మిషన్‌లో ఈ వాహనం లభిస్తున్నది.

టాటా సఫారి

టాటా మోటర్ తన మాడల్ సఫారిపై రూ.50 వేల నుంచి రూ.1.4 లక్షల వరకు డిస్కౌంట్‌ను కల్పిస్తున్నది. ఈ ఎస్‌యూవీ మాడల్ రూ.15.49–27.34 లక్షల ధరల శ్రేణిలో లభిస్తున్నది.

ఎంజీ హెక్టార్

హెక్టార్ మాడల్‌తో దేశీయ మార్కెట్లోకి అడుగుపెట్టిన ఎంజీ మోటర్..కస్టమర్లను ఆకట్టుకోవడానికి భారీ స్థాయిలో రాయితీ ఇస్తున్నది. అన్ని రకాల మాడళ్లపై రూ.2 లక్షల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. దీంతోపాటు గ్లోస్టర్ ఎస్‌యూవీపై రూ.6 లక్షల ధరను తగ్గించింది. దీంతో ధర రూ.38.80 లక్షల నుంచి రూ.43.16 లక్షలకు దిగొచ్చింది.

మారుతి జిమ్నీ

కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి జిమ్నీ మాడల్‌పై రూ.2.5 లక్షల వరకు డిస్కౌంట్‌ను ప్రకటించింది మారుతి సుజుకీ. ప్రస్తుతం ఈ కారు రూ.12.74 లక్షల నుంచి రూ.14.79 లక్షల మధ్యలో లభిస్తున్నది.

మహీంద్రా ఎక్స్‌యూవీ 400

మహీంద్రా తన తొలి ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ ఎక్స్‌యూవీ 400ని రూ.3 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది. 7.2 కిలోవాట్ల చార్జర్ కలిగిన మాడల్‌పై అత్యధికంగా రాయితీని ఇస్తున్నది.

అగార్ వుడ్.. ఆమ్దానీ ఫుల్

- సాగుకు ఆసక్తి చూపుతున్న రైతులు
- నాలుగేండ్లలో అధిక ఆదాయం
- ఈ ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్

హైదరాబాద్, అక్టోబర్ 26 (నమస్తే తెలంగాణ): సువాసనకు.. చక్కని ఆరోగ్యానికి.. గృహోపకరణ వస్తువులకు.. ఇలా ఎన్నో రకాలుగా ఉపయోగపడే 'అగార్ వుడ్' సాగుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. సాగుకు అనుకూలమైన వాతావరణం, అధిక ఆదాయం ఇచ్చేది కావడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో అన్నదాతలు ఈ పంట సాగును మొదలుపెడుతున్నారు. అటవీ, తోట పంటల సాగులో 'అగార్ వుడ్' రైతులకు సిరులు పండిస్తున్నది. ఇప్పటి వరకు తైవాన్, లావోస్, థాయ్‌లాండ్, మలేషియా, ఇండోనేషియా, సింగపూర్ వంటి దేశాల్లోనే ఈ చెట్లను సాగు చేస్తుండగా..తాజాగా తెలుగు రాష్ట్రాల్లోని రైతులు సైతం ఈ చెట్లను పెంచడానికి ముందుకొస్తున్నారు.

నాలుగేండ్లకే ఆదాయం..

సువాసనలు వెదజల్లే కలప వృక్షాలైన ఎర్రచందనం, శ్రీగంధం మాదిరే అగార్‌వుడ్. అయితే, ఆ చెట్లు ఆదాయం తెచ్చిపెట్టాలంటే దాదాపు 25 నుంచి 30ఏండ్ల పాటు ఎదురుచూడాలి. అదే అగార్‌వుడ్‌ని సాగుచేస్తే నాలుగేండ్లకే ఆదాయం కళ్లజూడొచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. ఒకసారి సాగుచేస్తే 40ఏండ్లపాటు పలు రకాలుగా ఈ చెట్టు ఆదాయం తెచ్చిపెడుతుంది. మిగితా చెట్లతో పోలిస్తే అగార్‌వుడ్ చెట్లకు చీడపీడల ప్రభావం ఉండదు. ఈ చెట్లు ఫంగస్‌ను ఆహారంగా మలుచుకొని బలంగా పెరుగుతుంది. నాటిన నాలుగేండ్లకు చెట్టు కాస్త లావు అయ్యాక కాండానికి రంధ్రాలు పెట్టి ఫంగస్‌ను ఎక్కిస్తారు. దీంతో కాండం లోపల రెజిన్ లాంటి పదార్థం విడుదలై కొన్ని రకాల రసాయనాలను విడుదల చేయడంతో అగార్‌వుడ్ సుగంధ భరితమవుతుంది. అనంతరం ఆ బెరడు తొలగించి సేకరించి చెక్కముక్కలను కిలోల చొప్పున విక్రయిస్తారు. ఒక చెట్టుకు ఆరునెలల్లో సుమారు మూడు కిలోల వరకు చెక్క ముక్కలు వస్తే కిలో ధర రూ.లక్ష నుంచి రూ.3లక్షల వరకూ ఉంటుంది.

నూనెకు డిమాండ్..

అగార్‌వుడ్ చెక్క ముక్కల్ని ప్రాసెస్ చేసి సేకరించే నూనెకు అరబ్ దేశాల్లో ఎంతో డిమాండ్ ఉంది. నాణ్యతను బట్టి లీటరు నూనె ధర రూ.30–70లక్షల వరకు ధర పలుకుతుంది.

అగార్‌వుడ్‌ను ఉపయోగించే ఉత్పత్తులు

- అగరబత్తీలు, ధూపం, అత్తరు తయారీ
- జీడ్స్‌గా దండలు, బ్రెస్‌లెట్లు
- మెడిసిన్, గ్రీన్ టీ పొడి
- గృహోపకరణాలు

జియో దివాళి ధమాకా

హైదరాబాద్, అక్టోబర్ 26: టెలికం దిగ్గజం జియో..దివాళి ధమాకా ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన చౌకైన 4జీ ఫీచర్ ఫోన్‌ను రూ.699కి తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. 4జీ నెట్‌వర్క్ పరిధిలోకి మరింత మంది యూజర్లను తీసుకురావాలనే ఉద్దేశంతో ఇటీవల విడుదల చేసిన ఫీచర్ ఫోన్లను దీపావళి పండుగను దృష్టిలో పెట్టుకొని భారీగా తగ్గించినట్లు పేర్కొంది. స్వల్ప కాలం మాత్రమే ఈ ఆఫర్ అందుబాటులో ఉండనున్నదని పేర్కొంది. ఈ ఫోన్‌తో పాటు నెలవారి ప్లాన్‌ను ఉచితంగా అందిస్తున్నది. ఈ ఆఫర్ కింద అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్‌తోపాటు 14జీబీ డాటా, 455 లైవ్ టీవీ చానెళ్లను తిలకించవచ్చును.

అవినీతి ఆరోపణలపై నలుగురు పోలీసుల సస్పెండ్

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, అక్టోబర్ 26: అవినీతి ఆరోపణలపై కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో గతంలో విధులు నిర్వహించిన ఎస్ఐ సోనియా, ఏఎస్ఐ మను, కానిస్టేబుల్ ఉమేశ్, రమేశ్‌ను సస్పెండ్ చేస్తూ శనివారం మల్టీ జోన్–1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఓ కేసు విషయంలో ఎస్ఐ అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో ఎస్పీ డీవీ శ్రీనివాస్ రావు విచారణ జరిపి ఐజీకి నివేదిక అందించారు. ఈ నివేదిక ఆధారంగా ఐజీ ఉత్తర్వులు జారీ చేశారు.

అభ్యంతరాలుంటే తెలుపాలి

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 26: తెలంగాణ వైద్య విధాన పరిషత్–జిల్లా ఆసుపత్రుల ప్రధానాధికారి కార్యాలయ పరిధిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు, సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులను ఒప్పంద పద్ధతిలో భర్తీ చేసే ప్రక్రియలో ప్రాథమిక మెరిట్ జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30వ తేదీలోగా తెలియజేయాలని జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయ పర్యవేక్షకుడు డాక్టర్ కోటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. మెరిట్ జాబితాను జిల్లా అధికారిక వెబ్‌సైట్ https:// mancherial.telangana.gov.in లో, కార్యాలయ నోటీసు బోర్డులో ఉంచినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులకు అభ్యంతరాలు ఉంటే ఈ నెల 28 నుంచి 30వ తేదీలోగా ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని ఎఫ్–24లో గల జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయ పర్యవేక్షకులకు రాతపూర్వకంగా సమర్పించాలని తెలిపారు.

కనకరాజు మృతి తీరని లోటు

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, అక్టోబర్ 26: ప్రముఖ గుస్సాడి కళాకారుడు కనకరాజు మృతి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు తీరని లోటని ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకు ముందు జైనూర్ మండలం మార్లవాయిలో కనకరాజు పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, రాజేందర్, రాజు, టీఏజీఎస్ జిల్లా అధ్యక్షురాలు మాల శ్రీ, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టీకానంద్, ఉపాధ్యక్షుడు నిఖిల్, నైతం రాజు, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

శ్రీరాంపూర్, అక్టోబర్ 26: శ్రీరాంపూర్ ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు ఈనెల 30లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని, వాక్ ఇన్ అడ్మిషన్‌కు హాజరు కావాలని ప్రిన్సిపాల్ సుజాత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐటీఐలో మిగిలిన సీట్ల భర్తీకి 7వ విడుత నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు వెబ్‌సైట్ https//iti.telangana govi.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇది వరకు దరఖాస్తు చేసుకున్న వారు తిరిగి దరఖాస్తు చేసుకోనవసరం లేదని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈనెల 30లోగా ఒరిజినల్ సర్టిఫికెట్లు, దరఖాస్తు ఫారంతో కళాశాలలో రిపోర్టు చేయాలని కోరారు. కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ కోర్సులో 11, డ్రాఫ్ట్‌మెన్ సివిల్ కోర్సులో 17 సీట్లు ఉన్నట్లు పేర్కొన్నారు.

మా బాబును ఆదుకోండి

సాయం కోరుకుంటున్న బాబు తల్లిదండ్రులు

- వేడి సాంబారులో పడి ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్న బాలుడు
- ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని వేడుకుంటున్న తల్లిదండ్రులు

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 25: మంచిర్యాలలోని ఏసీసీ ప్రాంతానికి చెందిన చేతి శ్యాంకుమార్–శైలజ దంపతులకు ఇద్దరు కుమారులు. శ్యాంకుమార్ మంచిర్యాలలోని లిటిల్ స్మైల్ ఫౌండేషన్‌లో ఆర్గనైజర్‌గా పని చేస్తున్నారు. ఫౌండేషన్ నిర్వాహకులు ఆర్డర్ ఇస్తే తన ఇంట్లో భోజనం తయారు చేసి రైల్వే స్టేషన్ సమీపంలో అనాథలు, పేదలకు పంపిణీ చేస్తారు. కాగా, సోమవారం ఓ దాత భోజనం ఆర్డర్ చేయగా, వంటలు చేసి పక్కన పెట్టాడు. అదే సమయంలో తనతో పాటు చిన్న కొడుకు దుర్గావరుణ్ (4) అక్కడే ఉన్నాడు. కోతుల గుంపు రావడంతో వాటిని చూసి భయపడిన దుర్గావరుణ్ ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న వేడి సాంబారు గంజులో పడ్డాడు. 60 శాతం శరీరం కాలిపోగా, వెంటనే మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించాలని వైద్యులు సూచించారు. అప్పటికే బాబు అపస్మారక స్థితిలోకి వెళ్లి, చర్మం పూర్తిగా ఊడిపోయి రక్తస్రావం కావడంతో స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ దవాఖానలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. రోజుకు రూ. 30 వేల నుంచి రూ. 40 వేల వరకు ఖర్చవుతున్నదని, దాతలు స్పందించి ఆర్థిక సాయం అందించాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. దాతలు ఫోన్ పే, గూగుల్ పే నంబర్ 96423 30742 లేదా ఎస్‌బీఐ బ్యాంక్ ఖాతా నంబర్ 62182861153కు సాయం చేయాలని కోరుతున్నారు.

రసాభాసగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

మందమర్రి, అక్టోబర్ 26: క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ జగం కళ అధ్యక్షతన శనివారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశం రసాభాసగా సాగింది. గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన అభివృద్ధి పనులను కేవలం అధికార పార్టీ కౌన్సిలర్ల వార్డుల్లోనే కొనసాగిస్తూ, మిగతా వార్డుల్లో ఎందుకు చేపట్టడం లేదని ప్రతిపక్ష కౌన్సిలర్లు అధికారులతో వాగ్వాదానికి దిగారు. మున్సిపాలిటీలో ఎలాంటి అభివృద్ధి పనులు జరుగడం లేదని సమావేశ హాల్ నుంచి బీఆర్ఎస్ కౌన్సిలర్లు బయటకు వచ్చి నిరసన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులు జరగకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఎందుకు చేపట్టడం లేదని వారు అధికారులను ప్రశ్నించారు.? ఇందిరమ్మ కమిటీల ఏర్పాటులో కూడా తమకు ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. అధికారులు, పలువురు నాయకులు కలిసి తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ కమిటీలను ఇష్టారీతిన ఏర్పాటు చేసుకున్నారని పేర్కొన్నారు. పట్టణంలో గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపట్టాలని, గతంలోనే పూర్తయిన డబుల్ బెడ్రూం ఇండ్లను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సమావేశంలో 11 అంశాలను ప్రవేశ పెట్టగా మెజార్టీ కౌన్సిలర్‌లు అన్ని అంశాలకు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, కో–ఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు, అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న కౌన్సిలర్లు

మంత్రి సీతక్కకు ఆహ్వానం

మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న సభ్యులు

దండేపల్లి, అక్టోబర్ 26: దండేపల్లి మండలం గుడిరేవు గోదావరి తీరంలోని పద్మల్‌పురి కాకో ఆలయంలో ఈనెల 28న నిర్వహించే దండారి దర్బార్ ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావును ఆలయ కమిటీ సభ్యులు హైదరాబాద్‌లో కలిసి ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి, ఆలయ కమిటీ చైర్మన్ సోము, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పుర్క బాపురావు, రాయి సెంటర్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు



ఏరియ ప్రేక్షకుల కొరికపై
నేడే చూడండి
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 2.15,6.15
ఏషియన్ లక్ష్మీకళ సినీప్లెడ్ ఎ/సి - మూసాపేట్
11.30,2.30,6.30,9.30



నేడే చూడండి
దేశి
70 - ఆర్‌టీసి క్రాస్ రోడ్స్ 11.15,2.45,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
11.15,2.30,6.15,9.30





సంధ్య 35 - ఆర్‌టీసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మెగా - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00,2.00
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.00,6.15
సెన్సేషన్ 70 ఎ/సి - ఖైరతాబాద్
అంజలి - సికింద్రాబాద్ 11.00,9.00
AMB ఎఎంబి - గచ్చిబౌలి 10.45,4.40,7.20PM
ఎఎఎ - అమీర్‌పేట్ 10.30AM,7.15PM
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.25,12.40,3.15,8.35
PRASAD'S ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 12.25,3.05,8.15
INOX బంజారాహిల్స్ 2.15,10.40PM
INOX జి.ఎస్.ఎమ్ - మలక్‌పేట 12.00,4.50,10.40PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 11.00AM,10.40PM
INOX సత్వ నెక్లెస్ మాల్ - కవాడిగూడ 2.15,10.40PM
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 11.30AM,8.00PM
PVR ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్ 7.55PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.55,8.00PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 12.15,8.05PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 5.10,10.40PM
PVR సరిలేయా - పంజాగుట్ట 7.20,10.10PM
PVR సినిథర్ - ఎర్రమంజిల్ 11.15AM,8.15PM
PVR సినిథర్ - మూసారంబాగ్ 2.00,7.55PM
PVR ప్రిస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 11.10AM,7.55PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.10,8.05PM
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 12.20,8.10PM
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 11.15AM,8.00PM
Cinépolis లులూ మాల్ - కూకట్‌పల్లి 2.30AM,8.30PM
Cinépolis CCPL - మల్కాజిగిరి 11.00AM,8.15PM
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్
ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘాట్ 11.15,6.15
తాక్కూరి - ఐ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - తూప్రాన్
11.00,2.00,6.00,9.00
Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 11.00,1.10,7.15PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.00AM,8.20PM
Cinépolis సుధ - శాలిబండ 12.00,5.20PM
MOVIETIME ఫ్లాటినమ్ - అమీర్‌పేట్ 2.00,7.30PM
MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 2.00,1.00PM
MOVIETIME ఫ్లాటినమ్ - గచ్చిబౌలి 2.00,7.30PM
ASIAN ఎంకొంబ్ - అత్తాపూర్ 1.20,7.35PM
CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్ 11.15AM,6.15PM
ASIAN ఏపీ స్క్వేర్ - ఉప్పల్ 10.40,4.35,10.30PM
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 1.25,4.40PM
GPR జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి 1.00PM
ఏషియన్‌రాళిక - కాప్రా 10.40AM,4.25PM
ఏపీప్లస్‌నెట్ ఎ/సి - కొంపల్లి 10.45AM,7.30PM
మురళి సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 11.30AM,7.40PM
మురళి సినిమాస్ - ఐడీఎల్ 4.30AM,10.20PM
మురళి సినిమాస్ - చందానగర్ 11.30AM,7.40PM
రాఘవేంద్ర - మల్కాజిగిరి 1.00AM,7.20PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 11.30AM,8.00PM
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 11.00AM
సీపీమాల్ - ఆర్.సి.పురం 10.45AM,7.30PM
జెపి ఎ/సి - చందానగర్ 10.45AM,10.35PM
GLOBAL CINEMAS LLP

లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 2.45,6.30,9.45
PRASAD'S ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 8.15PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 2.00PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.25,8.05PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 12.45,7.20PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.30,2.10,8.00
PVR సరిలేయా - పంజాగుట్ట 2.05,11.00PM
PVR సినిథర్ - ఎర్రమంజిల్ 1.05,7.40PM
PVR సినిథర్ - మూసారంబాగ్ 1.00,7.35PM
PVR ప్రిస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 2.00PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.50,8.00PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 1.55,7.35PM
Cinépolis లులూ మాల్ - కూకట్‌పల్లి 5.35PM
Cinépolis CCPL - మల్కాజిగిరి 5.25PM
Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 5.10PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 2.15PM
INOX బంజారాహిల్స్ 11.30,7.50PM
INOX జి.ఎస్.ఎమ్ - మలక్‌పేట 2.10,7.50PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 1.55PM
INOX సత్వ నెక్లెస్ మాల్ - కూకట్‌పల్లి 1.15,7.30PM
INOX అశోక - వై.జంక్షన్ 5.00,10.40PM
INOX మురళి సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 3.40PM
INOX మురళి సినిమాస్ - ఐడీఎల్ 1.00PM
INOX మురళి సినిమాస్ - చందానగర్ 3.40PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.50PM
MOVIETIME ఫ్లాటినమ్ ఎ/సి - గచ్చిబౌలి 4.30PM
AMB ఎఎంబి - గచ్చిబౌలి 10.15,4.25,7.35,10.30
ఎఎఎ - అమీర్‌పేట్ 1.15,7.35PM
ASIAN ఏపీ స్క్వేర్ - ఉప్పల్ 1.30,7.30PM
ASIAN ఎం.జె.ఆర్ ఎ/సి - నారపల్లి 4.25PM
ఏపీప్లస్‌నెట్ - కొంపల్లి 1.20,10.30PM
సీపీమాల్ - ఆర్.సి.పురం 1.45,7.40PM
అపర్ణ - నల్లగండ్ల 2.00,4.50PM
జెపి - చందానగర్ 4.40,10.35PM
ఎస్ఆర్ సినిమాస్-వరంగల్, జెమిని కాంప్లెక్స్ - వరంగల్, మంత్రాఎఐశ్రీనివాస - కరీంనగర్, ఎఐడి - మహబూబ్‌నగర్, శ్రీరామ - సుల్తానాబాద్, యస్ఆర్-శ్రీనివాస - మంథాని, సినిఆర్ వేణు - నిజామాబాద్, టీతాప్రసాద్ - నిజామాబాద్, మిట్రోస్ - మిర్యాలగూడ, SVC జెమిని - మంచిర్యాల, SVC ప్రతిమా - కరీంనగర్, SVC మల్టిప్లెక్స్ - గద్వాల్, సినిఆర్ సినిమా - ఆర్మూర్, మిరజ్‌సినిమాస్ - రాయచూర్



3D హిందీ వెర్షన్
రామకృష్ణ 35 - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15
తారకరామ - కాచిగూడ 11.15,2.15,6.00,9.00
Cinépolis మంత్రామాల్ ఎ/సి - అత్తాపూర్ 1.00,2.30,6.00,7.30,8.30,11.0,11.10
Cinépolis లులూ ఎ/సి - కూకట్‌పల్లి 5.55PM
Cinépolis స